
కాళయుక్త దీపావళి కథల పోటీలో రు 116/- కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# హైదరాబాద్ స్టేషన్‌లో అందరూ హడావిడిగా గోదావరి ఎక్స్‌ప్రెస్ కోసం ఎదురుచూసే సమయంలో ప్లాట్‌ఫారం మీదకు తాపీగా అడుగుపెట్టేడు సత్యమూర్తి.

ఒక బెడ్డింగ్, ఒక సూట్‌కేస్‌లతో చెదరిన జుత్తును సర్దుకుందామని ఎత్తిన చేతితో దూరంగా నిలబడి వున్న కూలీని పిలిచేడు. మాసిన పైజమా చొక్కాలతో నిర్లక్ష్యంగా ఘదలిన గెడ్డంతోవున్న అతన్ని చూసిన కూలీ పట్టించుకోకుండానే ఆరిపోయిన బీడీని మళ్ళీ వెలిగించుకొని ముందుకు సాగిపోయాడు.



ప్లాట్‌ఫారం మీదనున్న గడియారం సరిగ్గా ఏడు గంటలు చూపిస్తోంది. అసహనంగానిలబడిన సత్యమూర్తికి ఆశాదీపంలా ప్లాట్‌ఫారం మీదకు అడుగుపెట్టింది సుబ్బలక్ష్మి. చంటిదాన్ని. గౌతమిని గుండెలకు హత్తుకుని సత్యమూర్తి వైపు నీరసంగా చూసి తల దించుకుంది సుబ్బలక్ష్మి. బెడ్డింగ్‌పైన సూట్‌కేస్ ఉంచి సుబ్బలక్ష్మిని సమీపిస్తున్న సత్యమూర్తిని చూస్తుంటే పెనుతుపానుకు జడిసిన సూర్యుడు సాగర గర్భంలోనికి చేరినట్లనిపిస్తుంది. ఇప్పుడతని భుజంమీద మూడేళ్ళ కూతురు గౌతమి ఉంది. ఇంతవరకు ఇద్దరి పిల్లల్ని ఎత్తుకున్న సుబ్బలక్ష్మి అలసట తీర్చుకొంటున్నది. సుబ్బలక్ష్మి ప్లాట్‌ఫారం మీదనున్నగడియారం చూసి సత్యమూర్తితో "ఏడూ అయిదు దాటింది. బండిలో చోటు దొరుకుతుందంటారా? జనం ఎక్కువగా ఉన్నట్లున్నారు. అసలే గౌతమి ఒళ్ళు పెనంలా కాలిపోతున్నది" సుబ్బలక్ష్మి మరి మాట్లాడలేకపోయింది.

సత్యమూర్తి నిర్వేదంగా సుబ్బలక్ష్మి ముఖంలోనికి చూసి భుజంమీదనున్న గౌతమి బుగ్గలను మెల్లగా తాకేడు.


ఎదురుగానున్న ఎర్రత్రికోణం పరిమిత కుటుంబం, సుఖ పరివారం బోర్డులని చూసి మూడు నెలల క్రితమే ఆపరేషన్ చేయించుకున్న సత్యమూర్తి గర్వించేడు గౌతమి, చంటిదాన్నను చూసి.

అంతలో గంట గణగణ మ్రోగింది. జనం తోపుడు పెరిగింది- అందరి ఆతృతలను మోసుకొచ్చిన గోదావరి ఎక్స్‌ప్రెస్ ఒకటవ నంబరు ప్లాట్‌ఫారం మీద ఆగింది. రిజర్వేషన్ కంపార్ట్‌మెంటుల వద్ద జనం తోపుడు చూసి అటువెళ్ళకుండానే ఎదురుగా ఆగిన జనరల్ కంపార్ట్‌మెంట్‌లోకి కిటికీ ప్రక్కసీట్‌లోకి తన

బెడ్డింగ్. ప్లాట్‌ఫారం మీద నుండే అడ్డొచ్చిన వారినందరినీ దాటుకొని లోపలికి తోసి. లేనిబలం తెచ్చుకొని దాని మీద సూట్‌కేస్ పెట్టి అంతమంది జనంలో నుండి సుబ్బలక్ష్మిని లోపలకు నెట్టాడు. కిటికీ నుండి గౌతమిని. చంటిదాన్ని అందించి కిటికీలోంచే లోపలికి వచ్చి బెడ్డింగ్ క్రిందపెట్టి సూట్‌కేస్ సీట్‌క్రింద లోపలకి నెట్టి. కిటికీ ప్రక్క గౌతమిని ఒళ్ళో కూర్చోపెట్టుకున్నాడు. ప్రక్కనే సుబ్బలక్ష్మి ఒళ్లో చంటిదానికి పాలిస్తోంది.

బండినిండా జనం. కూర్చున్నవాళ్ళ కంటె నిలబడ్డవారు ఎక్కువ. గాలి లేదు. ఫాన్‌లు తిరగవు. ఒకటే ఉక్క. బండి కదలదు. ఉండబట్టలేని జనాలు కొందరు అప్పుడే చుట్టలు. బీడీలు ముట్టించేరు. కొందరు రాజకీయాలలోనికి దిగరు. మరి కొందరు సినిమా సంభాషణలు మొదలు పెట్టేరు. విడుదల అయిన సినిమాలు, రాబోతున్న సినిమాల గురించి చర్చ జోరుగా సాగుతోంది. కొందరు ఇవేమీ పట్టించుకోకుండా ఉన్నారు. వారిలో సత్యమూర్తి ఒకడు.

సత్యమూర్తి హైదరాబాద్‌లో ఒక చిన్న ప్రభుత్వోద్యోగి. విశాఖపట్టణం నుండి ఏడాది క్రితం బదిలీ అయి హైదరాబాద్‌లో కాపరం పెట్టేడు ఆరునెలల క్రితమే. సుబ్బలక్ష్మి చంటిదానితో హైదరాబాద్ చేరింది. వచ్చిననాటి నుండి గౌతమికి ఎప్పుడూ అనారోగ్యమే. జ్వరమో. జలుబో ఏదో ఒకటి గౌతమిని అలా పీడిస్తూనే ఉంది. డాక్టర్ వద్దకు వెళ్ళని ఆదివారం లేదు. ఇంటి అద్దె నెలకి నూరు రూపాయిలయితే డాక్టర్‌కు. మందులకు ఏభయి, అరవై రూపాయలు అవుతున్నాయి. మధ్య తరగతి సగటు మనిషికి ఖర్చులకి, జీతానికి మధ్య "పై ఆదాయం" వంతెన లేకపోతే ఈ రోజుల్లో కష్టమని తెలిసి. సత్యమూర్తి వంతెన లేకుండానే సంసార సాగరాన్ని ఈదడానికి చేసే ప్రయత్నంలో ఋణ కెరటాల తాకిడికి తట్టుకోలేకపోతున్నాడు. ప్రతి నెలా ఏదో ఒక ఖర్చు పెనపడుతోంది. క్రిందటి నెల తమ్ముడి జీతం. అంతకు ముందు నెల పండగ బట్టలు, రాబోయే నెల తమ్ముడి పరీక్ష ఫీజు. ఈ నెల ఖర్చు ఏమీ లేదని అనుకునేసరికి తల్లికి ఒంట్లో బాగులేదని వెంటనే రమ్మనమని టెలిగ్రామ్ వచ్చింది. మళ్ళీ మార్వాడీ దగ్గరకు వెళ్ళక తప్పలేదు. మళ్ళీ అప్పు చేసేడు సుబ్బలక్ష్మి గాజులు తాకట్టు పెట్టి. ప్రయాణం అనుకోకుండా తగిలింది. నిన్నటి నుండి గౌతమికి జ్వరం. అలవాటు ప్రకారం డాక్టరు మందులిచ్చేడు. సాయంత్రానికి తగ్గినట్లే తగ్గి మళ్ళీ పెరిగింది. ఒళ్ళు తెలియకుండా మూలుగుతోంది. సుబ్బలక్ష్మిని. పిల్లలని హైదరాబాద్‌లోనే ఉంచి ఒక్కడే వెడదామనుకుంటే సుబ్బలక్ష్మి ఒప్పుకోలేదు. అవతల అత్తగారు ప్రమాదస్థితిలో, ప్రాణాపాయ పరిస్థితిలో ఉండగా రాకుండా ఉండలేనని. వచ్చితీరతానని పట్టుపటడంతో సత్యమూర్తి కాదనలేకపోయాడు. సరే అన్నాడు. జ్వరంతో ఉన్న గౌతమిని తీసుకువెళ్ళవచ్చని అనడంవలన. అకస్మాత్తుగా బయలుదేరడంవలన రిజర్వేషన్ దొరకలేదు. అందులో పండగలు వస్తు



# పరిచయం



"జన్మం బరంపురంలో. సంవత్సరం 1954. ఇంటర్ చదువుతూండగ వివాహం. శ్రీవారు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్. ప్రస్తుత నివాసం మధ్యప్రదేశ్. దేవాస్ జిల్లా లోని కన్నోద్. చిన్నప్పటినుంచి సాహిత్యాభిలాష వున్నా ఇంతవరకు కలం కదపడానికి సాహసించలేదు. వ్రాసిన తొలికథ 'సంగమం'కు బహుమతినిచ్చి పాఠకలోకానికి పరిచయం చేస్తున్న "ఆంధ్రజ్యోతి"కి కృతజ్ఞతలు. సంఖ్యా బలం తక్కువ అయినా వైవిధ్యంగల రచనలను చేయాలని ఆకాంక్ష."

కథకు బహుమతినిచ్చి ప్రోత్సహిస్తున్న మీకు కృతజ్ఞురాలిని.

—శ్రీమతి శంభర శ్రీలక్ష్మి

---

న్నాయి. విపరీతమయిన జనసందోహంలో ఎలాగయితేనేం, పెట్టిలోకి వచ్చేక తన అదృష్టాన్ని అభినందించుకున్నాడు సత్యమూర్తి. ఈరోజు లేస్తూనే గౌతమి ముఖం చూసేడు. బంగారు తల్లి గౌతమి ముఖంచూస్తే ఎటువంటి విఘ్నాలయినా తొలగిపోతాయి. గౌతమి లేత చెక్కిళ్ళను స్పృశించి వదలి, ఒక్కసారి ప్లాట్‌ఫారం మీదకి చూసేడు. ఏడూఇరవై అయింది. బండి కదులుతోంది. కిటికీలవెంట పరిగెడుతూ బండిలోని బంధువులకు, స్నేహితులకు వీడ్కోలు చెబుతూ కొందరు, నిలబడి చేతిరుమాళ్ళ నూపుతూ కొందరు, బండి ముందుకు వెడుతూంటే తిరుగుముఖం పట్టినవాళ్ళుకొందరు. నాగవల్లితర్వాత పెళ్ళివారి విడిదిలా వుంది ప్లాట్‌ఫారం. నిర్లిప్తంగా చీకటిలోకి చూస్తూ, వెలుగుతున్న ఎలక్ట్రిక్ లైట్లను చూసి నిట్టూరుస్తూ వుండిపోయాడు అతని కుడిచేయి గౌతమిని జోకొడుతోంది. కిటికీలోంచి బయటకు చేయి చాపి ఎందుకో అర్థంకాక మళ్ళీ లోపలకి తీసుకుని కిటికీలో మోచేయి ఆన్చుకుని కూర్చున్నాడు. ఆశల గమ్యాలకు పరుగుతీస్తోంది గోదావరి ఎక్స్‌ప్రెస్:

సికిందరాబాద్ స్టేషన్‌లో ఆగింది రైలు. అక్కడా జనం నిరీక్షిస్తున్నారు.

"ఈ పెట్టి ఖాళీ-ఎక్కండి" ఓ గొంతు.

"ఇధరావోజీ! ఏ డబ్బా ఖాలీ పడా హై-అందర్ ఛలో జల్దీ" మరో గొంతు.

"కమ్ హియర్ లెట్సగో బి క్విక్" మరొక గొంతు.

ఎన్నో గొంతులు. ఎందరో మనుషులు. అందరికీ ఒకటే ఆరాటం. ఎక్కే జనం ఎక్కువ. లోపల చోటు తక్కువ. అందరికీ ప్రయాణం ఏ విధంగానయినా సాగించాలనేదే ధ్యేయం ప్రేలాడి అయినా సరే వెళ్ళి తీరాలనే సంకల్పానికి వచ్చేసేరు కొందరు. ఆ రద్దీలో చిన్నా పెద, ఆడా మగా, ముసలీముతక తేడాలు లేవు.

అదే సమయంలో గౌతమి గొంతు విప్పింది. ఏడుపు ఆపటంలేదు. సముదాయించలేకపోతున్న సత్యమూర్తివైపు నిస్సహాయంగా చూసింది సుబ్బలక్ష్మి. బండి ఎప్పుడు కదులుతుందో తెలియదు. ఒడిలోని చంటిది కూడా గుక్క పట్టింది. సుబ్బలక్ష్మి సముదాయిస్తోంది.

బండి కదిలింది. సికిందరాబాద్ స్టేషన్ నుండి చీకటి కోణాలను ఛేదిస్తూ గోదావరి ఎక్స్‌ప్రెస్ కృష్ణా గోదావరీ తీరాలను చేరాలనే ఆరాటంతో నురగలు కక్కుతున్న గుర్రంలా పరుగులు తీస్తోంది.

కాజీపేట స్టేషన్ చేరబోతోంది. గౌతమి పరిస్థితి బాగులేదు. ఒళ్ళు కాలుతున్నా చెమట విపరీతంగా పట్టింది. చిన్నగా వెక్కిళ్ళు ప్రారంభం అయ్యేయి. అది గమనించిన సుబ్బలక్ష్మి భయంగా సత్యమూర్తిని తట్టింది. సత్యమూర్తికి కూడా గౌతమి పరిస్థితి ప్రమాదకరంగా మారుతోందనిపించింది. మధ్యలో దిగిపోదామనిపించి సత్యమూర్తి సుబ్బలక్ష్మిని అడిగేడు. సుబ్బలక్ష్మి చేయి గౌతమిని నిమిరింది. దిగిపోదామనిపించిన సుబ్బలక్ష్మిని కుక్కిమంచంలో సత్యమూర్తి కోసం ఎదురు చూస్తున్న అతని తల్లిలా గౌతమి చూసింది.

అత్తగారిని చూడటం ముఖ్యమని తోచింది, ముందుకు వెళ్ళిపోదామనే అన్నది సుబ్బలక్ష్మి చివరికి. ఈ హడావిడిలో కాజీపేట స్టేషన్ వెనకపడింది. చూస్తూండగానే వరంగల్ కూడా వెనక పడింది.

కంపార్ట్‌మెంట్ కొంత ఖాళీ అయింది. అయినా జనం నిలబడే వున్నారు. అప్పుడప్పుడు లోపలికి గాలి వస్తోంది. పైన ఫేన్, బయట నిశ్చలంగా కదిలే చెట్లని చూసి నిట్టూర్చింది. లోపల లైట్లని చూసి ఆకాశంలోని నక్షత్రాలు వెక్కిరించేయి. ఊపిరి విడవబోయే క్షయరోగి ప్రాణంలా ఉన్న లైటుకి దగ్గరగా చేతినెత్తి టైమ్ చూసి పదకొండయిందన్నాడు సత్యమూర్తి.

గౌతమి ఒంటిపై చెమటను అద్దింది సుబ్బలక్ష్మి. సత్యమూర్తికి ఎదురుగా కిటికీకి దగ్గరలో కూర్చున్న వ్యక్తి బీడీ ముట్టించి ఆ దీపం వెలుగులో సినిమా పత్రిక పేజీలు తిప్పడం ప్రారంభించేడు.

సుబ్బలక్ష్మి మోచేత్తో పొడిచింది సత్యమూర్తిని, ఈ పెట్టెలో డాక్టరెవరయినా ఉన్నారేమో కనుక్కోమని.

"గౌతమి పరిస్థితి ఏమీ బాగులేదా?

---

## విరక్తి

ఒకడు జీవితంమీద విరక్తిపుట్టి, ఆత్మహత్య చేసుకొనేందుకు ఊరికి దూరంగా, రైలు పట్టాల మీద కూర్చున్నాడు. ఆ దారిని పోతున్న ఒకడు "ఏం చేస్తున్నా విక్కడ?" అని ఆదుర్దాగా అడిగాడు. "రైలుకిందపడి చావాలని వచ్చాను."

"మరి అన్నంమూటకూడా ఎందుకు నీతో?"

"ఆ! వెధవరైళ్ళు సమయానికి వచ్చి చస్తున్నాయా? ఏమన్నానా? ఈ లోపల ఆకలైతే తింటానికి ఈ అన్నం తెచ్చుకున్నాను."

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

అయినా ఈ పెట్టిలో డాక్టరు ఉంటారంటావా ?" సత్యమూర్తి ఒక్కొక్క మాట అన్నాడు.

"పోని ప్రయత్నం చేయండి"

"అది కాదు లక్ష్మీ...."

"పోనీ గార్డుని అడగండి ప్రక్క స్టేషన్‌లో."

"అలాగే."

సుబ్బలక్ష్మి చంటిదాన్ని జోకొట్టడం ప్రారంభించింది. వీరిద్దరి సంభాషణని గమనించిన ఎదుటి సీట్‌లోని వ్యక్తి ఆరిపోయిన బీడీని చీకట్లోకి విసరి సినిమా పత్రికను రూళ్ళకర్రలా చుట్టి దానితో మోకాలిని తట్టుకోవడం ప్రారంభించి, దూరంగా వెనక్కి పరుగులు తీస్తున్న దీపాలను తదేకంగా చూస్తున్న సత్యమూర్తిని తట్టి పిలిచాడు సౌమ్యంగా.

అతన్ని చూసిన సత్యమూర్తికి సుడిగాలికి ఎదురొడ్డి నిలిచిన పర్వతం గుర్తొచ్చింది. సత్యమూర్తి భయం పటాపంచలయింది. ఆపద్బాంధవుడిలా అనిపించేడు.

"మీ అమ్మాయికి ఒంట్లో బాగులేదా?" అతని ప్రశ్న.

"అవునండి" గొంతుపొర మారింది సత్యమూర్తికి. కళ్ళలో నీళ్ళు తిరిగేయి. "నిన్నటి నుండి జ్వరం. అయినా ప్రయాణం చేయక తప్పలేదు. పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఏం చేయాలో తోచటం లేదు."

## పాపం ఆకాశం

పాపం ఆకాశం...
బారెడేసి చేతుల్తో
నైల్యాన్ని హత్తుకుంటూ నిర్మలంగా
నవ్వుతుంది.
దాని గుండెలో మాత్రం
ఎప్పుడూ గుచ్చుకునె నక్షత్రాలె
అన్నిటినీ దులిపేసి
మళ్ళీ
ఉదయం కోసం
గెలక్సీ శకలాల మధ్య
చిరిగిపోయిన పేలికలతో
ఎర్రగా నవ్వుతుంది ఆకాశం.
పొద్దు వాలితే చాలు
మళ్ళీ నక్షత్రాల ముళ్ళు.
ఎన్నిసార్లో అలా....
నిరంతరంగా ఆకాశం నవ్వటానికి....
నక్షత్రాల గాయాల్ని మాన్చుకోవటానికి..

—కొండేపూడి నిర్మల

సత్యమూర్తి గొంతులోని ఆందోళనను అర్థం చసుకున్నాడతను. ఒకసారి తల ఊపి చేతిలోని సినిమా పత్రికను పక్కన పెట్టి లేచి గౌతమి చెతిని చేతిలోకి తీసుకుని నాడి చూసేడు. అంతే! గంభీరంగా ఉన్న అతని ముఖంలో ఆందోళన ప్రస్ఫుటంగా కనిపించింది. గౌతమి చేతినివదలి కంగారుగా లే..డు. అంతా గమనించిన సత్యమూర్తికి గాభరా పుట్టింది.


అతను లేస్తూ సత్యమూర్తితో "నాపేరు మార్కండేయుడు. మీరిక్కడే ఉండండి. నా సామాను చూస్తూండండి. నేనిప్పుడే వస్తాను" అని చెప్తూనే వెళ్ళిపోయేడు.

ఒక్కొక్క చోటే ఆగుతూ కొంచెం గట్టిగా "ఈపెట్టెలో ఒక పసిపాప ప్రమాదకర పరిస్థితిలో ఉంది. మీలో డాక్టర్ ఎవరయినా ఉన్నారా?" అని అరవడం ప్రారంభించేడు. ఎవరూ బదులీయలేదు. నిద్రాభంగమయిన కొందరు మళ్ళీ నిద్రపట్టక ఆవులిస్తూ అతన్ని తిట్టుకొంటున్నారు. అతని ప్రశ్నకు సమాధానం రావటంలేదు. సమయం మించిపోతోంది. కాని సత్యమూర్తికి ఎంతసేపూ ఒకే ఆలోచన. విజయవాడ స్టేషన్‌లో బండి ఆగగానే గార్డును కలిసి పరిస్థితి చెప్పి డాక్టర్‌కోసం ప్రయత్నం చేయాలి.

మార్కండేయుడు తిరిగి వచ్చి "ఈ పెట్టెలో ఎవరూ సమాధానం యీయటం లేదండి. విజయవాడ స్టేషన్‌లో దిగి ప్రక్క కంపార్ట్‌మెంట్స్‌లో ఎవరయినా ఉన్నారేమో అడగాలి" అని హెచ్చన్నాడు.

వాతావరణం నిశ్చలంగా ఉంది.

ప్లాట్‌ఫారం మీద ఆగకుండానే దిగబోయే జనాన్ని దిగనివ్వకుండానే లోపలికి వచ్చేస్తున్నారు ప్లాట్‌ఫారం మీద అంతవరకూ నిరీక్షించిన జనం. అంతమంది జనాన్ని తోసుకుంటూ అతికష్టంమీద దిగిన మార్కండేయుడు కిటికీ ప్రక్కకు వచ్చి సత్యమూర్తిని పేరుపెట్టి పిలిచి- "నేనిప్పుడే వస్తాను. మీరు కంగారుపడకుండా ఉండండి" అని ఎటో వెళ్ళిపోయేడు. కాలం గడుస్తోంది. ఆతృత పెరుగుతోంది. ఆశ తగ్గుతోంది. వచ్చే ఇంజన్ కూతలు; వెళ్ళే ఇంజన్ల ఘీంకారాలు. మధ్యమధ్యలో ఎనౌన్సర్ల గొంతులు టీ కాఫీ సిగరెట్ అమ్మేవాళ్ళ అరుపులు, ఆర్తుల ఆక్రందనలు. ఆవేశాలు. ఆనందాలు అన్నీ కలసి అయోమయ పరిస్థితిని తలపింపచేసింది వాతావరణం. రాత్రి. పగళ్ళ తేడా లేకుండా ఆలపించే ముష్టివారి ప్రార్థనలకు తగిన ఫలితం కనిపించటం లేదు. సత్యమూర్తికి ఎదురుగా పదేళ్ళ అమ్మాయి కిటికీలోంచి చేయి చాపితే గౌతమి ముఖంలోకి చూడటం



తప్ప మరేమీ **చేయలేకపోయాడు**. గార్డును కలుసుకుందామన్నా, కదలడానికి గాని, క్రింద కాలు పెట్టడానికికాని చోటు లేదు. సత్యమూర్తి సుబ్బలక్ష్మి ముఖంలోకి. సుబ్బలక్ష్మి గౌతమి ముఖంలోకి చూస్తూండడం కనులు మూసుకున్న గౌతమి గమనించడంలేదు. ఒంటిది మాత్రం ఈ లోకాన్ని. బాధలని మరచి హాయిగా నిద్దలో బంగారు కల కంటున్నట్లు లేగులాబీ రేకుల మధ్యనుండి ప్రసరించిన సాయం భాను కిరణంలా నవ్వుతోంది.

బండి కదలబోతూండగ పరుగులతో వచ్చి ఎక్కిన మార్కండేయుడు గుణదలలో తనసీట్‌లోకి రాగలిగేడు

"సారీ మాష్టారూ." కూర్చుంటూ అన్నాడు మార్కండేయుడు, "పక్క రెండు పెట్టెలు తిరిగినా ఒక్క డాక్టర్ కూడా దొరకలేదు. గార్డ్ కనిపించలేదు. ఏలూరులో మళ్ళీ ప్రయత్నిద్దాం. ఏమంటారు?"

సత్యమూర్తి చూపులో జీవంలేదు.

మార్కండేయుడు మళ్ళీ బీడీ ముటించి ఆలోచనలో పడ్డాడు. విజయవాడలో చాలా మందే ఎక్కేరు. విషయం అడిగేడు. ఉత్సాహం కొద్దీ మార్కండేయుడి పక్క కూర్చున్నతను విషయం తెలుసుకుని సానుభూతి చూపేడు అతను. మొత్తానికి గౌతమి గురించి పదిమందికీ తెలిసింది.

గార్డ్‌తో పాటు ఒక డాక్టర్ కూడా బండీలో ఉండాలని ఒకరన్నారు.

ప్రతి జంక్షనలోను ఒక మొబయిల్ డిస్పెన్సరీని ప్రభుత్వం ఉంచాలని మరొకరన్నారు.

ఈ సంభాషణ పెరిగి పెరిగి అసలు విషయాన్ని వదలి రాజకీయాల మీదకు మళ్ళింది.

## శ్రద్ధ

ఉపన్యాసకుడు : అందరూ వెళ్ళిపోయినా, మీరు కూర్చుని శ్రద్ధగా నా వుపన్యాసం వింటున్నందుకు నా కృతజ్ఞత తెలియచేస్తున్నాను.

శ్రోత : నేను దానికి తగనండీ! ఎందుచేతనంటే మీ తర్వాత వుపన్యసించవలసినది నేనే!

## అస్తమయం

ఒక బాలుడు కొండశిఖరంమీద కూర్చుని, సూర్యాస్తమయాన్ని చూస్తూ తన్మయావస్థలో వున్నాడు. అప్పుడా దారిని ఒక వృద్ధుడు పోతూ అది చూచి "నాయనా! ఎంత అందంగా వుందో చూశావా? ప్రతిరోజూ నువ్విక్కడకు వచ్చి, సూర్యాస్తమయం చూసి, ఆనందిస్తున్నావనుకుంటాను" అన్నాడు.

"అబ్బ! అది సూర్యాస్తమయం కాదండి. మా స్కూలు తగలబడి పోతోంది" అన్నాడా బాలుడు.

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

ఏలూరు స్టేషన్ దాటింది.

గౌతమి కళ్ళు ఉన్నపాటున తెరుచుకున్నాయి. నెమ్మదిగా కళ్ళు విప్పిన గౌతమిని చూసి, సత్యమూర్తి హృదయంలో కోటి సముద్రాలు పొంగిన ఉత్సాహంతో గౌతమి కనురెప్పలను సున్నితంగా ముద్దుపెట్టుకుని కునికిపాటు పడుతున్న సుబ్బలక్ష్మిని లేపేడు. ఆశతో చూస్తున్న గౌతమిని చేతుల్లోకి తీసుకుని రెండు బుగ్గలూ ముద్దెట్టుకుంది సుబ్బలక్ష్మి. అస్పష్టంగా 'అమ్మా' అంటూ పెదవులు కదిల్చింది గౌతమి. ఇదంతాచూసిన మార్కండేయుడు తనచేతిలోకి ఆమె చేతిని తీసుకుంటే చిన్నగా నవ్వింది గౌతమి. గౌతమి బుగ్గలు తడుతూ మార్కండేయుడు సత్యమూర్తితో,


"బంగారేమీ పడకండి. ఆదుర్దా అనవసరం. జ్వరం తగ్గుతోంది. గోదావరి వచ్చేసరికి...."

మార్కండేయుని వాక్యాన్ని పూర్తి చేయనీయలేదు ఇంజన్ కూత, గౌతమి దడుసుకుంది. సత్యమూర్తి ముఖంలో ఉత్సాహం ఉరకలు వేసింది. గౌతమి అలా నవ్వుతూనే సత్యమూర్తిని చూస్తూ అస్పష్టంగా "నాన్నా" అని సుబ్బలక్ష్మిని చూస్తూ "అమ్మా" అనేటట్లు పెదవులు కదిలిస్తూ మార్కండేయుడిని చూస్తూ నవ్వుతూ కనులు మూసుకుంది.

పది నిముషాలయ్యేసరికి జోకొడుతున్న సుబ్బలక్ష్మి చేతికి గౌతమి ఒళ్ళు చల్లగా తగిలింది. కునుకుపాట్లు పడుతున్న సత్యమూర్తిని తట్టి లేపి కంగారుగా ఈ విషయాన్ని చెప్పింది. సత్యమూర్తి తెల్లబోయేడు ఆందోళనని అణచుకుంటూ, మార్కండేయుడు గౌతమి చేతిని చేతిలోకి తీసుకుంటే నిర్జీవంగా వాలిపోయింది. కనురెప్పలోసారి చూసి పెదవి విరిచేడు. గొల్లుమంది సుబ్బలక్ష్మి. రైలింజన్ కూడా శ్రుతి కలిపింది. సత్యమూర్తి బిత్తరపోయేడు. మార్కండేయుడు మెల్లిగా "ఇలాంటి సమయంలోనే ధైర్యం తెచ్చుకోవాలి." అన్నాడు. కాని మార్కండేయుడికి కొద్ది నిముషాల క్రితం తనచేతుల్లోకి తీసుకున్నప్పుడు గౌతమి నవ్విన నవ్వు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. అప్రయత్నంగా కళ్ళలో నీరు నిలిచింది. చొక్కాతో కళ్ళు తుడుచుకుని బీడీ ముట్టించేడు.

సుబ్బలక్ష్మి శోకాలకు అందరూ నిద్ర లేచేరు. ఈ వార్త కంపార్ట్‌మెంట్ అంతా వ్యాపించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. వస్తున్నారు. చూస్తున్నారు. పోతున్నారు. వచ్చిన వారిలో కొందరు సానుభూతిని చూపిస్తే, రానివారిలో కొందరు శవముందని, శవముండే పెట్టెలో ప్రయాణం చేయడం తమకు భయమని. అందరికీ అరిష్టమని అంటున్నారు.

కొద్ది క్షణాల వరకు ఒళ్ళో జ్వరంతో కాలిపోతున్న గౌతమిని, సానుభూతి చూపకపోతేమానె, ఇప్పుడు శవం, శవం అనే ఈ మనుషులమీద అసహ్యంకలిగింది సత్యమూర్తికి. ఆవేశాన్ని అణచుకొన్నాడు. పేదవాడి కోపం సామెత గుర్తు వచ్చింది. సానుభూతిని ఆశించే హృదయంలో అగ్నివర్షం కురుస్తూంటే, గౌతమిని గుండెలకు హత్తుకున్నాడు. మూడేళ్ళుగా తన కలలని పెంచి తన ఊహలను ఉప్పొంగించి తనతో ఆడి





తనకు కొత్త భాషను, మాటలను నేర్పిత తన బాల్యాన్ని మరోసారి గుర్తుచేసినఅపరంజి బొమ్మ గౌతమిని "శవం శవం" అనిపిలుస్తున్న వీరందరిమీద ఉక్రోషం కలిగింది సత్యమూర్తికి. ఉక్రోషం కలిగితేమాత్రం ఏం చేయగలడు ; గౌతమి ముఖంలోకి చూస్తూ, నిర్మలంగా నవ్వుతున్నట్లు కనిపించే గౌతమి మరి నవ్వదు. మాట్లాడదు. తనని గుర్రంలా వంగోమని వీపెక్కి ఇల్లంతా స్వారీ చేయదు. సైకిల్‌మీద షికారుకు రాదు. ఆ జ్ఞాపకాలను మాత్రం మిగిల్చి నిర్జీవంగా మిగిలిన గౌతమిని ఒక్కసారి హృదయానికి హత్తుకున్నాడు.

మార్కండేయుడు నెమ్మదిగా అడిగేడు సత్యమూర్తిని ఎంతవరకూ వెళ్ళాలని. విశాఖపట్టణమని విని "శవంతో అంత దూరం ప్రయాణం చేస్తారా?" అన్నాడు. అది సానుభూతి వాక్యమో, హేళనో తెలియలేదు సత్యమూర్తికి. కళ్ళవెంట జలపాతాలను మించిన ధారలు. గుండెలో పోటెత్తిన సముద్రాలు కడుపులో కోత. ఉక్రోషం, అసహాయత, అసహ్యం, అభిమానం, వాత్సల్యం, అనురాగం అన్నీ కలసిపోయి స్థయిర్యాన్ని, విచక్షణని కప్పేయడంతో సత్యమూర్తి గట్టిగా అరిచేడు

"మీకందరికీ దండం పెడతాను. నా కన్న తల్లిని శవం శవం అనకండి. మీకు పుణ్యముంటుంది. విశాఖపట్టణం చేరితే చాలు మాకు" తర్వాత మాటాడలేక పోయేడు.

"మేము కూడా విశాఖపట్టణం వెళ్ళాలి. అంతవరకు ఈ పెట్టెలో మీకు ఎదురుగా దడుసుకొంటూ ఎలా కూర్చోగలనయ్యా?" అన్నాడో పెద్దమనిషి.

"అంతగా మీకు భయమనిపిస్తే. నా బంగారుబొమ్మతో లావెట్రీలో కూర్చొని ."

అంతవరకూ ఏడుస్తున్న సుబ్బలక్ష్మి తలెత్తి గట్టిగా అరిచింది. "అదేం వీల్లేదు. నా గౌతమిని అనాధలా పాకీదొడ్లో ఉంచడం నేను సహించలేను. అంతగా అయితే ప్రక్క స్టేషన్లో దిగిపోతాం."

"పోనీ ఆ పని చేయండి" తాపీగా అన్నాడు దడుసుకున్న పెద్దమనిషి.

మార్కండేయుడు ఆ సూచనని త్రోసిపుచ్చాడు, అవేమీ పట్టించుకోవద్దన్నట్లుగా సత్యమూర్తితో-

"నా మాట వినండి మీరు! ఈ అర్ధరాత్రివేళ, తర్వాత స్టేషన్లో దిగిపోయి. తెలియని ఊళ్ళో ఏం అవస్థలు పడతారు మీరు? నేనో సలహా చెప్తా వినండి. క్షణమాగాడు. "కొవ్వూరు దాటగానే గోదావరి నది వచ్చినప్పుడు మీరు మీ అమ్మాయిని గోదావరితల్లి కడుపులోకి వదిలేయండి. కన్న కడుపుకోత నాకు తెలియంది కాదు. తాపీగా ఆలోచించండి. ఇంతకు మించి మరో మార్గంలేదు. మీ మంచికే చెప్తున్నాను".

మార్కండేయుడు చెప్పినదాన్ని ఒకరొకరుగా అందరూ సమర్ధించేరు. ఒకతనిలా అన్నాడు :

"ఈ మధ్యనే మా స్నేహితుడొకడు ఢిల్లీ నుంచి కలకత్తా వెడుతుంటే, అతని ముసలితల్లి హఠాత్తుగా బండిలోనే మరణించింది. పుణ్యం వస్తుందని. పెట్టిలో వారి సహాయంతో అతను దారిలో గంగా నదిపై రైలు వెడుతున్నప్పుడు తల్లి శవాన్ని జాగ్రత్తగా నదిలోకి విసిరేశాడు. ఇలాంటివి ప్రతిరోజూ జరుగుతూనే ఉంటాయి;

తర్వాత ఎవరి అనుభవాలు వారు చెప్తున్నారు. మార్కండేయుడి సూచనని సుబ్బలక్ష్మి ఒప్పుకోకపోయినా సత్యమూర్తి మరో మార్గం లేదనడంతో కుమిలిపోతూ తల వూపింది. సత్యమూర్తినుండి పదిలంగా తీసుకొని తన "చల్లటి తల్లి"ని ముద్దులాడుతున్న సుబ్బలక్ష్మికి....

తాను గర్భవతినని తెలిసిన రోజు సత్యమూర్తి చేసిన అట్టహాసం, తనకి పుట్టింటివారు గాజులు పెట్టినప్పుడు స్నేహితురాళ్ళు చేసిన హడావిడి, తన ప్రసవవేదన సమయంలో సత్యమూర్తి చేసిన హంగామా. కనులింకా తెరవని గౌతమిని చూస్తూ కన్నుగీటి కొంటెగా నవ్వుతున్న సత్యమూర్తి ఉత్సాహం. బాలసారెలో తనమాట నిలబెట్టడం కోసం సత్యమూర్తి ఇంటో జరిపిన వాదప్రతివాదాలు, సత్యమూర్తి గౌతమిని భుజంమీద వేసుకుని పాడిన జోలలు, వెన్నెట్లో గౌతమికి చందమామని చూపిస్తూ పాల అన్నం తినిపించడం. గుర్రంలా వంగి గౌతమిని వీపు మీద ఎక్కించుకొని ఇల్లంతా తిప్పుతూ చేసిన అల్లరి అన్నీ గుర్తుకు రాగా తొమ్మిది నెలల కలలపంటపి

## సూర్య కిరణాలు

పదవి కలిమి గలుగ పసులుగా
వర్తించి
నీచులైనవారు నిలుపుకోరు
ఎండుగడ్డి మంటలెంతకాలం
బుండు!
॥సూ॥

సర్వమున్నవాడు శాంతమ్ముగా
నుండు
ఏమిలేని యాత డెగిరిపడును
కుక్కగోల హెచ్చు కుంజరమ్ముకంటె
॥సూ॥

నీతిమంతులైన నియత శీలురనెపుడు
చెనకలేరు దుష్ట శీలురెవరు
అంటగలవె చెదలు మంటనెన్నండైన
॥సూ॥

దూలగొండి చూచి దూరమ్ము
పోదురు
మొక్కచుంద్రు తులసి మొక్క
చూచి
జనుల మంచిచెడులు జగతినిట్లు
గణింత్రు
॥సూ॥

చక్కదిద్దనేల సత్ప్రవర్తకులను
చెడినవారి బాగుచేయ గొప్ప
పాటినేల నెరువు పరచగా నేలరా
సూర్యారావు మాట సూటిబాట

-కూటికుప్పల సూర్యారావు

నేడు ఒకరో పవిత్రమైనదిగామార్చిన దైవాన్ని మౌనంగా శపిస్తోంది. అదే సమయంలో సత్యమూర్తి ఒడిలోని చంటిది మరోసారి నవ్వింది.

ఈ హడావిడిలో తాడేపల్లిగూడెం, నిడదవోలు స్టేషన్లు దాటేయి. సత్యమూర్తి చంటిదాన్ని సుబ్బలక్ష్మికిచ్చి గౌతమిని ఒడిలోకి తీసుకున్నాడు. పది నిముషాలవకుండానే మళ్ళీ సుబ్బలక్ష్మి ఒళ్ళోకి మారింది గౌతమి.

ఎదురుగా ఉన్న మార్కండేయుడు బీడీలు ఒకదాని తర్వాత ఒకటి వెలిగిస్తూనే ఉన్నాడు.

కొవ్వూరు స్టేషన్ వచ్చింది. అందరూ గౌతమి గౌతమిలో కలియబోయే క్షణం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ శోకాన్ని, విషాదాన్ని భరించలేనివారు దైవనామ స్మరణ చేస్తున్నారు. మార్కండేయుడు లేచి సత్యమూర్తితో గోదావరి రాబోతోందని చెప్పేడు.

ఆ క్షణంలో సత్యమూర్తి చేతుల్లో నుండి సుబ్బలక్ష్మి చేతుల్లోకి మళ్ళీ మారింది గౌతమి. చంటిది సత్యమూర్తి చేతిలో నిశ్చలంగా నిద్రపోతోంది.

గోదావరి బ్రిడ్జిమీద ఇంజన్ చక్రాలను మోపింది. ఒకటే చప్పుడు. క్రింద ఇసక పర్రలు, లంకలు. భక్తిపరులు కొందరు నాణేలు నదిలోకి విసరి గౌతమికి నమస్కారం పెట్టనారంభించేరు. లంక, తెల్లదుబ్బులు, కొంచెం నీరు, మళ్ళీలంక స్తంభాలను లెక్కపెడుతున్నవారు కొందరు. నరు వచ్చినవెంటనే గౌతమిని నదిలోకి విడవాలన్నాడు మార్కండేయుడు. ఆ మాట వినగానే, ఉండబట్టలేని సత్యమూర్తి సుబ్బలక్ష్మికి చంటిదాన్నిచ్చి, గౌతమిని చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు నుదుటిమీద. రెండు నిమిషాలు గడిచాయి.

కంపార్ట్‌మెంట్‌లో గోల. మార్కండేయుడిని అందరూ ఆలస్యం చేయించవద్దంటున్నారు. అవేమీ వినబడటంలేదు సుబ్బలక్ష్మికి, సత్యమూర్తికి. కొద్ది నిముషాలలో గౌతమిని శాశ్వతంగా వదులుకోవాలన్న దుఃఖం వారి చెవులలో ఈ ఘోష ప్రవేశించనీయకుండా అడ్డుపడి వారిద్దరిని ఈ శబ్దాలకు అతీతంగా ఉంచింది.

సత్యమూర్తి చేతిలో నుండి సుబ్బలక్ష్మి చేతిలోకి సుబ్బలక్ష్మి చేతిలో నుండి సత్యమూర్తి చేతిలోకి త్వరత్వరగా మారుతూ అంతిమ ప్రయాణానికి సిద్ధపడుతూ వుంది గౌతమి.

ఇంజన్ బ్రిడ్జిని దాటింది. గోదావరి నదిని పూర్తిగా దాటడానికి ఇంక మూడే నిమిషాల వ్యవధి వుంది:

కంపార్ట్‌మెంట్‌లో సాగర ఘోష.

"విసిరేయండి త్వరగా".

"గోదావరిని దాటేస్తోంది".

"ఆలస్యం చేస్తారేం?"

"తప్పదు మరి కష్టాలని భరించాలి."

"కష్టాలు మనుషులకు కాక మానులకి వస్తాయా?"

మస్తిష్కం స్తంభించిన సత్యమూర్తి గోదావరి నదిని, నిశ్చలంగా ఉన్న నీటి వంకా చూసేడు. ఒడిలోని గౌతమివైపు చూసేడు.

'విసిరేయ్" మార్కండేయుడు గొంతు చించుకున్నాడు.

గౌతమిని విసరబోయిన సత్యమూర్తి చేతుల్లో నుండి హఠాత్తుగా గౌతమిని తీసుకుని, క్షణంలో అతని ఒడిలో చంటిదాన్ని ఉంచింది సుబ్బలక్ష్మి.

ఎదురుగా దీపాలు అంతకంతకూ దగ్గరవుతున్నాయి.

"ఆలస్యం చేయరాదు. దుఃఖాన్ని అణచుకుని విసిరేయండి" మార్కండేయుడు అన్నాడు.

అదేమాట సత్యమూర్తి అనుకున్నాడు. వెంటనే ఒడిలోని బిడ్డని గోదావరి నీటిలోకి పడేటట్టు కిటికీ నుండే విసరి ఆ తెల్లటి బట్టలు మంచు ముద్దలా గోదావరిలోకి దిగుతూ, నీటిని తాకిన అలజడికి పైకి ఎగిరిన నీటిని చూసి నదీమతల్లికి అర్పించిన కూతురిని తలచుకొంటూ ఆకాశంలో తల దాచుకున్నాడు సత్యమూర్తి.

అదే సమయంలో అతనికి గౌతమిని అందించిన సుబ్బలక్ష్మి చేతులనోసారి, తన ఒడిలోని గౌతమినోసారి, ఎదురుగా కొయ్యబారిపోయిన మార్కండేయుడినోసారి వెనకపడిన గోదావరినోసారి వెంట వెంటనే చూసిన సత్యమూర్తికి బండి ఆగినప్పుడు సామానులందించేయి ప్లాట్‌ఫారంమీద. కూలీల పెదవుల నుండి వెలువడిన 'గోదావరి గోదావరి' అన్న మాటలు.

★

---

## కత్తిరింపు

నాటకమంతా అయ్యాక ప్రయోక్త తెర ముందుకు వచ్చి "మహాశయులారా! మీరందరూ నాటకం శ్రద్ధగా చూచినందుకు మా ధన్యవాదాలు. ఇందులో ఏమైనా కత్తిరించవలసిన భాగాలుంటే దయచేసి తెలియచెయ్యండి" అని వేడుకున్నాడు. ఒక ప్రేక్షకుడు "ఆ! చాలా కత్తిరించాలి. ముఖ్యంగా గ్రంథకర్తకీ, దర్శకుడికీ; కథానాయకుడికీ, కంఠాలు కత్తిరించాలి" అని అరిచాడు.

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

